సంపుటి :02 సంచిక :301 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

ఆదివారం 08, ఫిబ్రవరి 2026



ఆధ్యాత్మిక కేంద్రంగా

## కొడవటంచ


- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రూ.86.30 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం

03

## రేపటితో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి చెక్

- సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మైకుల మోత
- అమలులోకి రానున్న 'సైలెన్స్ పీరియడ్'
- బయటి వ్యక్తులు మున్సిపాలిటీ వీడాల్సిందే..
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ రాహుల్ శర్మ

04



భూపాలపల్లి జిల్లా

# ఎక్కడికి పోదు

జిల్లా పోతుందనే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

- ఉన్న జిల్లాల తొలగింపు, కొత్త జిల్లాల ఏర్పాటు గాని పరిశీలనలో లేదు
- సింగరేణి మెడికల్ బోర్డు రద్దు ఆలోచన ప్రభుత్వ దృష్టిలో లేదు
- అభివృద్ధి పనుల కోసం భూపాలపల్లి మున్సిపాలిటీకి రూ.92 కోట్లు ఇచ్చాం
- అభివృద్ధిలో భూపాలపల్లిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వానిది
- నకిలీ గండ్ర, ఒరిజినల్ గండ్ర మధ్య పోటీ జరుగుతుంది
- సత్తన్న నాకెంతో సన్నిహితుడు.. అభివృద్ధికి శ్రమిస్తున్నాడు
- బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదని, జిల్లాల రద్దు ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆదివారం భూపాలపల్లి జిల్లాలో పర్యటించిన ఆయన.. అభివృద్ధి పనుల కోసం మున్సిపాలిటీకి రూ.92 కోట్లు కేటాయించడమే కాకుండా, బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధికి రూ.4వేల కోట్లు వెచ్చిస్తామని ప్రకటించారు. సింగరేణి మెడికల్ బోర్డు రద్దు వార్తలను కొట్టిపారేస్తూ కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇదే తరుణంలో "నకిలీ గండ్ర వర్సెస్ ఒరిజినల్ గండ్ర" అంటూ రాజకీయ సెటైర్లు వేస్తూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ మారిన ఫిరాయింపుదారులకు గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

– అక్షరదర్బార్, భూపాలపల్లి

02



# అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పావుశెట్టి సునీల్
- ఇంటింటి ప్రచారంలో సునీల్ ధీమా

పరకాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పావుశెట్టి సునీల్ స్పష్టం చేశారు. ఆదివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులోని సీతారాంపురం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కోసం తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.

– అక్షరదర్బార్, పరకాల

03

మున్సిపల్ ఎన్నికల వేళ నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ మార్కు పాలనపై నిప్పులు చెరుగుతూ.. గత ఎన్నికల్లో వేసిన ఒక్క తప్పుడు ఓటు ప్రజల జీవితాల్లో రెండేళ్ల గోసను మిగిల్చిందని ధ్వజమెత్తారు. "దొంగ హామీల"తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, అభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శిస్తూ.. రాబోయే ఎన్నికల్లో రేవంత్ సర్కార్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

– అక్షరదర్బార్, నర్సంపేట

02

- మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పండి
- నర్సంపేట రోడ్ షోలో కేటీఆర్

తప్పుడు ఓటుతో

# రెండేళ్ల గోస





# భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు

- జిల్లా పోతుందనే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు
- ఉన్న జిల్లాల తొలగింపు, కొత్త జిల్లాల ఏర్పాటు గాని పరిశీలనలో లేదు
- సింగరేణి మెడికల్ బోర్డు రద్దు ఆలోచన ప్రభుత్వ దృష్టిలో లేదు
- అభివృద్ధి పనుల కోసం భూపాలపల్లి మున్సిపాలిటీకి రూ.92 కోట్లు ఇచ్చాం
- అభివృద్ధిలో భూపాలపల్లిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వానిది
- నకిలీ గండ్ర, ఒరిజినల్ గండ్ర మధ్య పోటీ జరుగుతుంది
- సత్తన్న నాకెంతో సన్నిహితుడు.. అభివృద్ధికి శ్రమిస్తున్నాడు
- బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**అక్షరదర్బార్, భూపాలపల్లి :**

భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదని, కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధిలో భూపాలపల్లి జిల్లాను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు మొదట రేగొండ మండలం కోడవడం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు స్వామివారిని దర్శించుకుని అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రారంభించారు అనంతరం భూపాలపల్లి శివారులోని గణపురం మండలం చెల్పూర్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజా పాలన అభివృద్ధి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సభకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం జిల్లాల తొలగింపునకు నిర్ణయించిందని అందులో భాగంగా భూపాలపల్లి జిల్లా పోతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక ప్రకటన చేశారు. ఉన్న జిల్లాల తొలగింపు, కొత్త జిల్లాల ఏర్పాటు ఆలోచన గాని ప్రభుత్వ పరిశీలనలో లేదని అన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయాలంటే బహిరంగంగా ప్రజలకు చెప్పి శాసనసభలో చర్చించి ప్రతిపక్షాల సూచనలను తీసుకున్న తర్వాతే జిల్లాల గురించి ఆలోచన చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అంతేకానీ భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదని, జిల్లా పోతుందనేది తప్పుడు ప్రచారమేనని అన్నారు. భూపాలపల్లి జిల్లా పోతుందని కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. భూపాలపల్లిని అభివృద్ధి చేస్తామని చెప్పారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 మున్సిపాలిటీలకు గత రెండేళ్లలో తమ ప్రభుత్వం రూ.6,116 కోట్లను అభివృద్ధి పనుల కోసం కేటాయించినట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీకి రూ.92 కోట్లు, పరకాల మున్సిపాలిటీకి రూ.52 కోట్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.5287 కోట్లు, ఇలా ఇతర మున్సిపాలిటీలకు కూడా నిధులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

### - బోర్డు రద్దు ఆలోచన లేదు

సింగరేణి మెడికల్ బోర్డు రద్దు ఆలోచన ప్రభుత్వ దృష్టిలో లేదని ముఖ్యమంత్రి అన్నారు. సింగరేణి మెడికల్ బోర్డుపై కొందరు విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మికులు కోరుకున్న విధంగా కార్మికులకు మేలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్టు చెప్పారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. మూడు నాలుగు వేల కోట్లు ఖర్చు అయినా వెనకాడేది లేదని ప్రకటించారు. తద్వారా ఆలయాలకు మహర్దశ పట్టనుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కొడవటంచ ఆలయం కూడా మరింత అభివృద్ధి చెందనుందని అన్నారు.

### - నకిలీ, ఒరిజినల్ మధ్య పోటీ

భూపాలపల్లి లో ఇద్దరు గండ్ర మధ్య పోటీ జరుగుతుందని, వీరిలో ఒకరు నకిలీ గండ్ర అని, మరొకరు ఒరిజినల్ గండ్ర అని అన్నారు. మీరు గతంలో గెలిపిస్తే పార్టీ మారి మోసం చేసిన గండ్రకు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించడం ద్వారా గుణపాఠం చెప్పాలని, అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఒరిజినల్ గండ్ర వెన్నంటి ఉండి మున్సిపల్ ఎన్నికల్లో విజయాన్ని అందించాలని ముఖ్యమంత్రి అన్నారు. భూపాలపల్లి అభివృద్ధి కోసం గండ్ర సత్తన్న శ్రమిస్తున్నారని, తనకు సత్తన్న సన్నిహితుడని చెప్పారు. తనతో ఉన్న సాన్నిహిత్యంతో అభివృద్ధికి కావాల్సిన నిధులు సాధిస్తాడని, మున్సిపల్ శాఖ కూడా తన వద్దే ఉందని చెప్పారు. అభివృద్ధి కోసం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ముఖ్యమంత్రి పిలుపు ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ నేతలు పలువురు సభలో పాల్గొన్నారు.

# తప్పుడు ఓటుతో రెండేళ్ల గోస

- మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పండి
- నర్సంపేట రోడ్ షోలో కేటీఆర్



అక్షరదర్బార్, నర్సంపేట : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. భారీ జనసందోహం నడుమ సాగిన ఈ ప్రదర్శనలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నర్సంపేట ఒకప్పుడు పోరాటాలకు గడ్డ అని, ఉద్యమాలకు అడ్డా అని కేటీఆర్ గుర్తుచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క తప్పుడు ఓటు వేసినందుకు ప్రజలు రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు కుంటుపడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన గ్యారెంటీలను "దొంగ హామీ లు"గా కేటీఆర్ అభివర్ణించారు. "కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం చేసే దండు పాళ్యం బ్యాచ్. మాటలతో మోసం చేసి ఓట్లు దండుకున్నా రు తప్ప, ప్రజలకు చేసిందేమీ లేదు" అని మండిపడ్డారు.

### - రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదు

ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎ స్ అభ్యర్థులను గెలిపించాలని, తద్వారా ఈ అప్రజాస్వామిక పాలనపై తిరుగుబాటు చాటాలని కోరారు. రోడ్ షో పొడవునా బీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండాలతో కేటీఆర్ కు ఘనస్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఆయన వివరించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ వెంట పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

### - లారీ కింద పడి వ్యక్తి దుర్మరణం

అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం జరిగి న రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కో ల్పోయాడు. మండల కేంద్రంలోని గారెపల్లి అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలక లం రేపింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రాజయ్య అనే వ్యక్తి గారెపల్లి అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకున్నారు. ఒక్కసారిగా వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు కింద పడి ఆత్మహత్యకు ప్రయత్నించారు. అయితే, బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సును పక్కకు మళ్లించడంతో ప్రమాదం తప్పింది. కానీ, దురదృష్టవశాత్తూ అదే సమయంలో బస్సు వెనుక వస్తున్న లారీ రాజయ్యను గమనించలేకపోయింది. బస్సు నుంచి తప్పించుకున్న రాజయ్య లారీ కింద పడిపోయాడు. లారీ వెనుక టైర్లు ఆయనపై నుండి దూసుకెళ్లడంతో మృతదేహం నుజ్జునుజ్జై గుర్తుపట్టలేని విధంగా మారింది.

### - పోలీసుల దర్యాప్తు

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కాటారం పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, మృతుడు ఇప్పలపల్లికి చెందిన రాజయ్యగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజయ్య ఆత్మహత్యకు ప్రయత్నించడానికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. కాటారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై తరచూ వాహనాల రద్దీ ఉండటం, ఇలాంటి విషాదకర సంఘటనలు జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

- 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పావుశెట్టి సునీల్
- ఇంటింటి ప్రచారంలో సునీల్ ధీమా

అక్షరదర్బార్, పరకాల : పరకాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పరకాల మున్సిపాలిటీ పరిధి లోని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పావుశెట్టి సునీల్ స్పష్టం చేశారు. ఆదివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులోని సీతారాంపురం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కోసం తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.

**- పరకాలలో పుట్టిన వాడిని**

ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ, తాను పరకాలకు వచ్చిన వాడిని కాదని, పరకాలలోనే పుట్టి పెరిగిన వ్యక్తినని తెలిపారు. గతంలో వార్డు సభ్యుడిగా గెలిచి ప్రజలకు సేవ చేసిన అనుభవం తనకు ఉందని, అప్పుడు, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న నిజమైన కాంగ్రెస్ వాదినని ఆయన పేర్కొన్నారు. స్థానికుడినైన తనను ఆదరించాలని ప్రజలను కోరారు.

**- మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఏడో వార్డు అభివృద్ధిలో వెనుకబడిందని సునీల్ విమర్శించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఏడో వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దే పూర్తి బాధ్యత తనదేనని, ఇదే లక్ష్యంతో పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**- ప్రజల నుంచి భారీ మద్దతు**

సీతారాంపురం గ్రామ ప్రజలు సునీల్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, తమ వార్డు అభివృద్ధి సునీల్‌తోనే సాధ్యమని చెపుతున్నారు. రోజురోజుకూ సునీల్ ప్రచారానికి ప్రజల మద్దతు పెరుగుతుండటంతో 7వ వార్డులో కాంగ్రెస్ గెలుపు ఖాయమని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏడో వార్డులో తనకు ప్రజల నుంచి ఆశించిన ఆదరణ లభిస్తుందటతో సునీల్ ఉత్సాహంగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు.



## ఆధ్యాత్మిక కేంద్రంగా
# కొడవటంచ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రూ.86.30 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

అక్షరదర్బార్, రేగొండ : తెలంగాణలో ఆధ్యాత్మిక పర్యాటకానికి పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు. రూ.86.30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. రూ.12.15 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులను, రూ.74.15 కోట్లతో భక్తుల కోసం అత్యాధునిక అతిథి గృహాలు, అంతర్గత రహదారులు, ఇతర మౌలిక వసతుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి స్వయంగా రావి మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధి కేవలం భక్తికి సంబంధించింది మాత్రమే కాదని, అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. "కొడవటంచను రాష్ట్రంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ఇక్కడికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దేవాలయాల పునరుద్ధరణతో పర్యాటక రంగం అభివృద్ధి చెంది, గ్రామీణ ప్రాంతాలకు కొత్త దిశ లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈఓ మహేష్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

# రేపు పరకాలకు కేటీఆర్

**- రోడ్ షో, సభకు ఏర్పాట్లు**

అక్షరదర్బార్, పరకాల: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ తన స్పీడును పెంచింది. పరకాల మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఉదయం 10:30 గంటలకు పరకాల పట్టణంలో రోడ్ షో ప్రారంభం కానుంది. పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా సాగనుంది. బస్టాండ్ సెంటర్ నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శనగా కేటీఆర్ వెళ్తారు. అంబేడ్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగిస్తారు. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డులకు గాను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడ ప్రచారం ముమ్మరంగా సాగుతుండగా, రేపు కేటీఆర్ రాకతో కేడర్‌లో మరింత ఉత్సాహం నిండనుంది. ఈ రోడ్ షోను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని పార్టీ స్థానిక నాయకత్వం కోరింది.



# బీఆర్ఎస్ కు జనసేన సంపూర్ణ మద్దతు

**17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి రజినీ నవీన్ కు జనసేన అండ**

అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. 17వ వార్డులో జనసేన అభ్యర్థిగా ఉన్న ఇనుగాల భారతి బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరం రజినీ నవీన్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు అధికారికంగా వెల్లడించారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా, బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసి అభివృద్ధిలో భాగస్వాములవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు ఇనుగాల సందీప్ మాట్లాడుతూ, బీఆర్ఎస్‌తోనే పరకాల పట్టణం సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. 17వ వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరం రజినీ నవీన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం జనసేన కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# మూడో వార్డులో కారు జోరు

**కౌన్సిలర్ అభ్యర్థి సృజన సుమంత్ కు జర్నలిస్టుల మద్దతు**



అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో బీఆర్ఎస్ పార్టీ వేగం పెంచింది. పరకాల మూడో వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సృజన సుమంత్ ఇంటింటి ప్రచారంతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. వార్డులో కారు గుర్తుకు పెరుగుతున్న ఆదరణతో ప్రచారంలో స్పష్టమైన జోరు కనిపిస్తోంది. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బీఆర్ఎస్ జెండాలు ఎగురవేయాలనే లక్ష్యంతో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకుసాగుతున్నారు. వ్యూహ–ప్రతివ్యూహాలతో ప్రత్యర్థి పార్టీల కంటే ముందువరుసలో నిలుస్తూ ప్రచారాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మూడో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సృజన సుమంత్‌కు జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ప్రచారం మరింత ఊపందుకుంది. అభ్యర్థి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తుండటంతో ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

# పరకాల స్మార్ట్ సిటీ బీజేపీతోనే సాధ్యం

**బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్**







అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం పరకాల పట్టణంలో పర్యటించారు. ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షుడు గాజు నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ కార్నర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, పరకాలను నిజమైన స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దగలిగేది ఒక్క బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. టీఆర్ఎస్ గత వైఫల్యాలు, కాంగ్రెస్ వర్తమాన పాలనలోని లోపాలను ఆయన ఎండగట్టారు. ఎల్ఐసీ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు జరిగిన భారీ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణమంతా కాషాయ జెండాలతో కళకళలాడింది. కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే గ్రామాలు, మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని, మార్పు కావాలంటే బీజేపీ అవసరమని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. సమావేశంలో హనుమకొండ జిల్లా ఇంచార్జ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల ఎన్నికల ఇంచార్జ్ ,వరంగల్ తూర్పు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people



# క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలో విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొంటున్నప్పటికీ, సరైన స్పోర్ట్స్ డ్రెస్సుల కొరత ఉందని గమనించిన గ్రామానికి చెందిన యువకుడు, కానిస్టేబుల్ కోగిల దినేష్ ఆదివారం క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు.గ్రామానికి చేరుకున్న దినేష్ విద్యార్థుల అవసరాలను తెలుసుకొని, తన వంతు సహకారంగా క్రీడా డ్రెస్సులు అందజేసి వారిని ప్రోత్సహించారు.ఆయన ఈ దాతృత్వ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.దినేష్ చేసిన సేవకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా అభినందించారు.విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇటువంటి సహకారం ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.



# రజిత గెలుపుకోసం చల్లా ఇంటింటి ప్రచారం

అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని ఐదో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గొడుగు రజిత గెలుపును కాంక్షిస్తూ పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ప్రత్యక్షంగా కలిసి బిఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత పరకాల పట్టణానికి నిధులు, సదుపాయాలు సమకూరాయని గుర్తు చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ప్రజలను కోరారు




# సీఎం బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

అక్షర దర్బార్ శాయంపేట: భూపాలపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి బాట బహిరంగ సభకు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వాహనాలలో కాంగ్రెస్ జెండాలెత్తి సభకు వెళ్లారు.శాయంపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.సభకు తరలిన వారిలో నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, మారపల్లి వరదరాజు, కట్టయ్య, దోర్నాల రాజు, సుదర్శన్, శంకరాచారి, వీరన్న, బుచ్చిరెడ్డి, తిరుపతి రెడ్డి ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులను
# గెలిపించండి

- కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 15వ, 21వ, 22వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు వేణుగోపాల మూర్తి, ఒంటేరు చక్రి, వీరేష్ రావు గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల కో ఆర్డినేటర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు ఇప్పటికే గుర్తించారని,మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.బిఆర్ఎస్ హయాంలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, మళ్లీ అదే అభివృద్ధి కొనసాగాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**7, 11వ వార్డుల్లో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఇంటింటి ప్రచారం**



అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో పరకాల బీజేపీ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ 7వ, 11వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణంలోని ఏడో వార్డులో బీజేపీ అభ్యర్థి ఆర్పి జయంత్ లాల్‌ను, 11వ వార్డులో బీజేపీ అభ్యర్థి మార్త రాజ భద్రయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఆదివారం పరకాల పట్టణంలోని విలీన గ్రామమైన సీతారాంపురం ఏడో వార్డుతో పాటు పట్టణంలోని ఏడో వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. అదేవిధంగా 11వ వార్డులో కూడా బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం, ఉచిత గ్యాస్, రైతుల కోసం పీఎం కిసాన్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీకి పరకాల ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు. డాక్టర్ సంతోష్ కుమార్ ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. "సార్ మీరు చెప్పిన వారికే ఓటు వేస్తాం" అంటూ పలువురు ఓటర్లు ధీమా వ్యక్తం చేశారు. సంతోష్ కుమార్ ప్రచారంతో పరకాలలో బీజేపీ అభ్యర్థుల ప్రచారం రోజురోజుకు మరింత బలపడుతుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# రేపు ప్రచారానికి తెర

- అమలులోకి 48 గంటల సైలెన్స్ పిరియడ్
- బయటి వ్యక్తులు మున్సిపాలిటీ పరిధి దాటి వెళ్లాలని కలెక్టర్ ఆదేశాలు



అక్షరదర్బార్, భూపాలపల్లి: ఈ నెల 11న జరుగనున్న పురపాలక ఎన్నికలకు 9వ తేది సాయంత్రం 5 గంటలకు అన్ని రకాల ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుండి మున్సిపాలిటీలో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కాలంలో బయట నుండి వచ్చిన వ్యక్తులు మున్సిపాలిటీ నుండి వెళ్లిపోవాలని సూచించారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన స్పష్టంచేశారు.

# కేటీఆర్ పై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు

అక్షర దర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ ఎలక్షన్ కో–ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేశ్ కుమార్ ఫిర్యాదు చేశారు. తాండూరులో జరిగిన ఎన్నికల సభలో కేటీఆర్ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడారని, డబ్బులు డిమాండ్ చేయాలన్నట్లుగా వ్యాఖ్యానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని, వారిపై సైతం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

# ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం

- 'ఐవా' హెచ్చరిక
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై వెలమ సంఘాల మండిపాటు
- హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం




అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలమ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం హిమాయత్ నగర్‌లోని ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ (ఐవా) కార్యాలయంలో తెలుగు రాష్ట్రాల వెలమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖ న్యాయవాదులు అత్యవసరంగా భేటీ అయ్యారు. ఒక కులాన్ని పదేపదే అవహేళన చేయడం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇటీవల మిర్యాలగూడలో జరిగిన సభలో వెలమ జాతిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలు అక్రోశంతో కూడుకున్నవని ఐవా ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఒక సామాజిక వర్గాన్ని కించపరచడం రాజ్యాంగ విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- సొంత పార్టీ నేతలకు అల్టిమేటం**

కాంగ్రెస్ పార్టీలో కీలక పదవుల్లో ఉన్న వెలమ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తీరుపై సమావేశం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "తమ జాతి గౌరవం కంటే పదవులే ముఖ్యం అనుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు. రేవంత్ రెడ్డితో బహిరంగంగా క్షమాపణ చెప్పించే బాధ్యత ఆ పార్టీలోని వెలమ నేతలే తీసుకోవాలని డి మాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలపై కేవలం నిరసనలతోనే ఆగిపోమని, చట్టపరంగా ముందుకు వెళ్తామని సంఘం నేతలు ప్రకటించారు. విద్వేషపూరిత ప్రసంగాల కింద న్యాయ నిపుణుల సలహాతో సీఎంపై కేసులు దాఖలు చేయాలని నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా జాతి ప్రయోజనాల కోసం విద్యార్థులు, యువత పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

**మీ నమ్మకమే మా బలం!**

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915